# జోరువానలోనూ మాన్‌సూన్ రెగట్టా పోటీలు

**హుస్సేన్‌సాగర్‌లో ఉత్సాహంగా పాల్గొన్న సెయిలర్లు**
**అగ్రస్థానంలో ఎన్ఎస్ఎస్ భోపాల్ జట్టు**

**హైదరాబాద్, జూలై 21,ప్రభాతవార్త:** జోరుగా వర్షం, ప్రతికూల వాతావరణాన్ని కూడా దేశంలోని సెయిలర్లు ధైర్యంగా ఎదుర్కొన్నారు. మూడు రోజులుగా హుస్సేన్‌సాగర్‌లో జరుగుతున్న మాన్‌సూన్ రెగట్టా పోటీలు గురువారం ఉత్సాహంగా సాగాయి. హుస్సేన్‌సాగర్‌లోకి వరదనీరు వచ్చి చేరినప్పటికీ ఛీఫ్ అంపైర్ అభిమన్యు పాట్యంకర్, రేస్ ఆఫీసర్ శ్రీకాంత్ చతుర్వేది మార్గదర్శకత్వంలో సెయిలర్లు ఉత్సాహంగా ముందుకుసాగారు. ఈపోటీల్లో తెలంగాణ, మధ్యప్రదేశ్, గోవా,మైసూర్ నుంచి తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్, ఎన్ఎస్ఎస్ భోపాల్, నేవీ బాయ్ స్పోర్ట్స్ కంపెనీ, తృష్ణ సేలింగ్ క్లబ్ ప్రాతినిత్యం వహిస్తున్న 6 రాష్ట్ర స్థాయి జట్లు పాల్గొన్నాయి. వర్షం ఏకదాటిగా వస్తున్నప్పటికీ రేస్‌లు మాత్రం అలాగే జరిగాయి. క్వాలిఫయిర్స్ ముగిసే సమయానికి మూడు జట్లు ఒకదానితో ఒకటి పోటీపడ్డాయి. ఈపోటీల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ భోపాల్ జట్టు ఫైనల్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. నేవీబాయ్స్ స్పోర్ట్ రజతం సాధించింది. తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ ,మైసూర్‌లోని తృష్ణ సెయిలింగ్ క్లబ్ మధ్య జరిగిన పోటీలో తెలంగాణపై తృష్ణ విజయం సాధించి కాంస్యపతకం



వర్షంలోనూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్న సెయిలర్లు

కైవసంచేసుకుంది. ఈసందర్భంగా మధ్యప్రదేశ్ జట్టు కెప్టెన్ ఏకలవ్య మాట్లాడుతూ ఇది మేం పాల్గొన్న అత్యుత్తమ పోటీ అన్నారు. అనేక ట్రోఫీలు, పతకాలతో అండర్ 15 కెరీర్‌ను ముగించడంతోపాటుగా మాన్‌సూన్ రెగట్టా ట్రోఫీని కైవసం చేసుకోబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ వార్త


సబ్‌స్టేషన్ వద్ద వరద నీటిని పరిశీలిస్తున్న సత్యనారాయణరావు

## మాన్‌సూన్ హెల్ప్ డెస్క్ 24 గంటలు పనిచేస్తుంది

**కమిషనర్ సత్యనారాయణరావు**

**దుండిగల్, జులై 20 ప్రభాతవార్త :** రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దుండిగల్ మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరావు వరద నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా వరద నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్ళే విధంగా తక్షణమే చర్యలు తీసుకోడంతో పాటు గాలికి విరిగిన చెట్లు, కొమ్మలను తొలగించాలని సంబంధిత విభాగం సిబ్బందిని ఆదేశించారు. కమీషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో మాన్‌సూన్ హెల్ప్‌డెస్క్, కాల్ సెంటర్ ( 9542715377, టోల్‌ఫ్రీనంబర్ 14420)ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవిన్యూ వార్డుకు ఒక డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. వర్షాకాలం సందర్భంగా మున్సిపల్ వాసులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన ఫోన్ ద్వారా మీ సమస్యలను తెలుపవచ్చని పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్, కాల్‌సెంటర్ 24గంలు పనిచేస్తుందన్నారు. ఆయనతో పాటు ఏఈ ప్రవీణ్‌కుమార్, సానిటరి ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో సారధి కళాకారులకు పిఆర్‌సి

**మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**సైఫాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి కళాకారులకు త్వరలో పిఆర్‌సి వస్తుందని రాష్ట్ర సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ హామీ ఇచ్చారు. కళాకారులకు నెల, నెలా వేతనాలు అందేలా చూస్తామని, త్వరలో సాంస్కృతిక సారధి రసమయి బాలకిషన్‌తో చర్చలు జరుపుతామన్నారు. గురువారం గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా వేద రజనీసాయిచంద్ ప్రమాణ స్వీకారం సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక రచయితల కో-ఆర్డినేటర్ యశ్‌పాల్‌తో ఆయన మాట్లాడారు. సారధి భవిష్యత్ ప్రస్తావనపై కొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, వర్షాకాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని యశ్‌పాల్‌కు మంత్రి సూచించారు. మంత్రిని యశ్‌పాల్‌తో పాటు సారధి గాయకురాలురేల రేల గంగ తదితరులు ఉన్నారు.

## కేంద్ర మంత్రిని అరెస్టు చేయడం సరైంది కాదు


కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా ఆందోళన చేస్తున్న బిజెపి నేతలు

**కంటోన్మెంట్, జూలై 20 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కేంద్ర మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని అరెస్టు చేయడం సరైంది కాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపానిలు తెలిపారు. బాటసింగారంలో నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలించేందుకు వెళ్తున్న క్రమంలో పోలీసులు అనుమతి లేదని,శాంతి భద్రతలను విఘాతంకలుగుతుందని చెబుతూ కేంద్ర మంత్రిని అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అరెస్టును నిరసిస్తూ, ఆయన పర్యటనను పోలీసులు అడ్డుకున్న తీరును నిరసిస్తూ గురువారం కంటోన్మెంట్ 4వ వార్డులోని పికెట్ చౌరస్తా లోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్‌ల విగ్రహం వద్ద బిజెపి నేతలు నల్ల జెండాలతో నిరసన తెలిపారు. కేసిఆర్ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్, బిజెపి నాయకులు టోపి శంకర్, సతీష్ కుమార్, విజయ్ యాదవ్, కనకరాజు, వీరవర్ధన్,కొమ్ముల మధు, నాగభూషన్ రెడ్డి, అశోక్ రాజ్ మల్లేశ్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన రోడ్లు.. ఇబ్బందుల్లో ప్రజలు


జలమయమైన 6వ వార్డు కాలనీలు

**అడ్డగుట్ట, జూలై 20 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, బస్తీలు జలమయమైన ఎలాంటి ప్రమాదాలు జరిగిన వెంటనే ససమాచారంఅందించాలని మారేడ్‌పల్లి తహసీల్దార్ కె.మాధవిరెడ్డి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ బారీ వర్షాల కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు మారేడ్‌పల్లి కార్యాలయంలో హెల్ప్‌లైన్ సెంటర్‌ను చేపట్టినట్లు ఆమె తెలిపారు. వరద నీటి ప్రవాహంతో ఏమైనా ఇబ్బందులు ఎదురైనా,ప్రమాదాలు జరిగినా 9440815880, 9849825432, 8977599968, 9000786663 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. బారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్ధార్ మాధవిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కమిషనర్ ఫల్గుణ్‌కుమార్**

**నార్సింగి, జూలై 20 ప్రభాతవార్త :** కురుస్తున్న వర్షాల సమయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మణికొండ మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్ తెలిపారు. గురువారం వర్షాన్ని లెక్క చేయకుండా ఆయన సిబ్బందిని వెంటబెట్టుకొని లోతట్టు ప్రాంతాలలో తిరిగారు. శానిటేషన్ సిబ్బందిని అలర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా వరదనీరు వెళ్లేందుకు మ్యాన్‌హోళ్లు తెరిస్తే అక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించారు. గతంలో మణికొండలో ఇలాగే వర్షాకాలంలో నాలాలో పడి ఓ వ్యక్తి దుర్మరణం జరిగిన సంఘటన మళ్లీ జరగకుండా సిబ్బంది జాగ్రత్త పడాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్లపై నీరు నిలువ ఉంటే, చెట్లు పడిపోతే వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. ప్రజలు వర్షాలు కురుస్తున్న సమయంలో చెట్లు, విద్యుత్ స్థంభాలకు దూరంగా ఉండాలన్నారు. మణికొండ మున్సిపాలిటీలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా ప్రజలు 18005997575కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కమీషనర్ ఫల్గుణ్ కుమార్ తెలిపారు.







# వీడనంటోన్న వర్షం..దంచుడే దంచుడు

**ముంచెత్తిన వాన-స్తంభించిన జనజీవనం**
**జలమయమైన రోడ్లు- ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన**
**విద్యాసంస్థలకు రెండురోజుల సెలవులు..ఓయూ పరీక్షలు రద్దు**

**హైదరాబాద్, జూలై 20 ప్రభాతవార్త**

నగరాన్ని వరుణుడు వీడనంటున్నాడు. గ్యాప్ లేకుండా కుమ్మేస్తున్నాడు. రాత్రి, పగలు నో బ్రేక్..నిరంతర వాన ధాటి.. ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్‌లు..నదులను తలపించిన ప్రవాహాలు...రోడ్లన్నీ జలమయం..ఎటు చూసినా వాన..వాన..వాన. పనులకు వెళ్లేవాళ్ల పడుతున్న యాతన అంతా ఇంతా కాదు. ఆఫీసు టైమింగ్స్‌లో అయితే రోడ్లన్నీ వెహికల్స్‌తో నిండిపోయాయి.నింగి నుంచి ఆగని వాన..నేలపై కదలని వాహనాలు..మధ్యలో తడుస్తున్న నగరవాసులు..గంటల తరబడి రోడ్లపై తడిసి ముద్ధయ్యారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాగల 72 గంటల్లో భారీ వానలు కురిసే అవకావం ఉందిన వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది.ఉస్మానియా యూనివర్సిటీలో గురువారం, శుక్రవారం జరగాల్సిన అన్నిరకాల పరీక్షలను రద్దు చేశారు.ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లింగంపల్లి దగ్గర రైల్వే అండర్‌పాస్ వరదనీటితో మునిగిపోయింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వరద ప్రాంతాల్లో పర్యటించారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్,పంజాగుట్ట, అమీర్‌పేట, బోరబండ, కూకట్‌పల్లి, మాదాపూర్, ఫిల్మ్‌నగర్, కుత్బుల్లాపూర్, ప్రగతినగర్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, మలక్‌పేట్, అంబర్‌పేటలోని పలు కాలనీలు నీటితో నిండిపోయియి. గోషామహల్ నియోజకవర్గంలోని నిజాంకాలేజీ, ఉస్మాన్‌గంజ్, మహరాజ్‌గంజ్, తదితర ప్రాతాల్లో రోడ్లన్నీ బురదతో పెరుగుపోయాయి. పటేల్‌నగర్‌లోని సాయికృష్ణ అపార్టుమెంట్‌లోకి మోకాళ్లలోతు నీరు చేరడంతో అపార్టుమెంట్ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. న్యూఅంబర్‌పేట మెయిన్ రోడ్లన్నీ గుంతలతో పెరిగుపోయాయి. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. మ్యాన్‌హోల్ పొంగిపొర్లి మురుగు నీటితో కలిసి దుర్వాసన రావడంతో ప్రజలు నానా అవస్థలు పద్దారు. రోడ్లపై





నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోడ్లు చెరువుల్లా మారిపోయాయి. చాలాచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జిహెచ్ఎంసి పరిధిలో సహాయ కార్యక్రమాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 9000113667ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

**మరో మూడు రోజులు భారీ వర్షాలే..**

వాయివ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మరో మూడు రోజుల పాటు పలుచోట్ల తేలిక పాటు నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే శుక్రవారం, శనివారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షంతో పాటు పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురుస్తాయని వెల్లడించింది. ప్రజలు చెట్ల కింద ఉందొద్దని, అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. వాయవ్య బంగాళాఖాతంలో మరొక ఆవర్తన ద్రోణి ఏర్పడే చాన్స్ ఉందని ప్రకటించింది. అల్పపీడన ప్రభావంతో హైదరాబాద్‌లో వర్షాలు పడ్డాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

**గంటల కొద్ది రోడ్లపైనే వాహనాలు..**

వాన కొనసాగుతూనే ఉండటంతో ట్రాఫిక్‌కు తీవ్రంగా ఇబ్బంది ఎదురైంది. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకున్నారు. ఉదయం నుంచి నగరంలో చాలాచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ఆఫీసులు, స్కూళ్లకు పోయే వాళ్లు అవస్థలు పడ్డారు. వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో నరకయాతన పడ్డారు. ఐటీ సెక్టార్‌లో అయితే కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ అయింది. లింగంపల్లి దగ్గర రైల్వే అండర్‌పాస్ వరద నీటిలో మునిగిపోయింది. రోడ్లపై ఓవైపు వర్షం, మరో వైపు ట్రాఫిక్‌తో రెండు మూడు కిలోమీటర్ల ప్రయాణానికి గంట సమయం పడుతోందని వాహనదారులు పేర్కొన్నారు. నగరంలో ప్రధానరోడ్లు లింగంపల్లి నుంచి ఖైరతాబాద్, సికింద్రాద్ నుంచి హైటెక్ సిటీ వరకు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సికింద్రాబాద్ నుంచి కోఠి వరకు ఫుల్ ట్రాఫిక్ ఉంది. కేపిహెచ్‌పి, జేఎన్టీయూ నుంచి హైటెక్‌సిటీ రోడ్డుపై 5కి.మీ మేర ఫుల్ ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఉదయం 8 గంటలకు ఆఫీసులకు బయల్దేరిన వాళ్లు ట్రాఫిక్ కారణంగా 11 దాటినా ఆఫీసులకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది.సికింద్రాబాద్, బేగంపేట్, హిమాయత్‌నగర్, అంబర్‌పేట, ఫీవర్ హాస్పిటల్, ఉప్పల్, హబ్సిగూడ, నాచారం తదితర ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

**లోతట్టు ప్రాంతాల్లో డీఆర్ఎఫ్ టీంలు..**

రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వెళ్లే దారిలో రైల్వే బ్రిడ్జి కింద భారీగా వర్షపు నీరు చేరుకోవడంతో ఈ దారి గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీరును అంచనా వేయకుండా కారు డ్రైవర్ ఈ దాడి గుండా వర్షపు నీరులోకి వెళ్లడంతో బ్రిడ్జి కింద వర్షపు నీరులో కారు చిక్కుకు పోయింది. కారు డ్రైవర్ కేకలు విన్న స్థానికులు జిహెచ్ఎంసి సిబ్బంది వర్షపు నీటిలో నుంచి కారు డ్రైవర్ ప్రాణాలు కాడారు.లోతట్టు ప్రాంతాల్లో డిఆర్ఎఫ్ టీమ్‌లను రంగంలోకి దింపారు.


నాంపల్లిలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్న పోలీసులు


పంజాగుట్టలో మోరీలోకి నీరుపోయేలా చేస్తున్న పోలీసులు


తిరుమలగిరిలో పడిపోయిన చెట్టును తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## అజ్మీర్ దర్గాను దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

**సికింద్రాబాద్, జూలై 20 ప్రభాతవార్త:**

అజ్మీర్ దర్గాను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ గురువారం దర్శించుకున్నారు. చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. చారిత్రాత్మకమైన అజ్మీర్‌ను ప్రతి యేడు దర్శించుకున్నట్లుగానే ఈయేడు కూడ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సంప్రదాయబద్ధంగా చాదర్‌ను సమర్పించారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నేతలు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌తో కలిసి అజ్మీర్ పర్యటనలో పాల్గొన్నారు.

## ప్రారంభమైన మొహర్రం

**చార్మినార్,జూలై 20 ప్రభాతవార్త :** ఆకాశంలో నెలవంక బుధవారం రాత్రి కనిపించటంతో గురువారం నుంచి మొహర్రం సంతాప దినాలు ప్రారంభం అయ్యాయి.హజ్రత్ ఇమామ్ హుస్సేన్,ఆయన కుటుంబ సభ్యుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ వారి ఆశయంకోసం షియాలు సంతాప దినాలను పాటిస్తారు.ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాతబస్తీలోని అషూర్‌ఖానాల పరిసర ప్రాంతాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.పదివ మొహర్రం సందర్భంగా జూలై నెల 29వ తేదీన డబీర్‌పురలోని బీబీకాఆలం నుంచి ఊరేగింపు ప్రారంభమై మీరాలంమండి,ఎత్తెబార్ చౌక్,సర్దార్ మహల్, చార్మినార్, చార్‌కమాన్, గుల్జారాహౌస్, పంజేషా, దారుషిపా మైదానం ప్రాంతాలు మీదుగా చాదర్‌ఘట్ వరకు కొనసాగుతుంది. పాతనగరంలోని పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది షియా ముస్లింలు పెద్ద ఎత్తున సామూహిక ఊరేగింపులో పాల్గొననున్నారు.హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ షియా ముస్లింలు 68 రోజుల పాటు మొహర్రం సంతాప దినాలను పాటిస్తారు.పాతబస్తీలో మొహర్రం సంతాప దినాలు ప్రారంభం కావటంతో దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# బార్‌లో ఇరువర్గాల ఘర్షణ-ఐదుగురిపై కేసు నమోదు

**మెహిదీపట్నం, జూలై 20, ప్రభాతవార్త :**

బార్‌లో ఇరువర్గాలు ఘర్షన పడ్డారు..కర్రలతో స్ట్రీట్ ఫైట్ చేయడంతో పలువురికి గాయాలైనాయి. ఈ సంఘటనపై కేసునమోదు చేసుకున్న పోలీసులు ఐదుగురిని రిమాండ్‌కు తరలించారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ సంఘటన ఆసీఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుడిమల్కాపూర్ కనక దుర్గా బార్ అండ్ రెస్టారెంట్‌లో చోటుచేసుకుంది. కార్వాన్, విశ్వేశ్వర్‌నగర్, కుమరాజిగూడ, అబ్దుల్లాపూర్ మెట్‌కు చెందిన కె.పవన్‌కుమార్ యాదవ్, సాయికుమార్, జి.రాజుయాదవ్, ఎం.వెంకట్ యాదవ్, ఎం.నరేందర్‌సింగ్ సోమవారం సాయంత్రం మద్యం తాగడానికి గుడిమల్కాపూర్‌లోని కనక దుర్గా బార్ అండ్ రెస్టారెంటుకు వెల్లారు. మద్యం తాగిన కొద్దిసేపటికి బార్‌లో పనిచేస్తున్న యువకుడిని సిగరెట్ తెమ్మని మందుబాబులు కోరగా



ఇరువర్గాల ఘర్షణలో గాయపడిన వ్యక్తి

అతను వినిపించుకోలేదు. దీంతో ఆగ్రహానికి గురైన మందుబాబులు బార్ యజమానితో గొడవకు దిగారు. బార్ యజమానికి, మందుబాబులకు మాటామాటా పెరిగి ఘర్షన పడ్డారు. విషయాన్ని గమనించిన బార్ నిర్వాహకులు మందుబాబులపై కర్రలతో దాడులకు దిగగా మందుబాబులు బార్ బయటకు పరుగులు తీశారు. ఈ విషయంపై బార్ నిర్వాహకులు ఆసీఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇన్‌స్పెక్టర్ సవారి నవీన్ కేసు నమోదు చేసుకొని ఐదుగురు మందుబాబులను రిమాండ్ తరలించారు. ఇదిలా ఉండగా మందుబాబులు మాత్రం పోలీసులు తమపై కక్షపూరితంగా వ్యవహరించారని, మేము ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా వారికి ఇష్టాను సారంగా ఫిర్యాదు రాసుకొని మాతోటి సంతకాలు తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులను ఆశ్రయించి న్యాయం కోరుతామన్నారు.


చెట్లను తొలగించిన దృశ్యం

## భారీ వర్షాలతో కూలిన చెట్లు

**ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బందితో తొలగింపు**

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గాంధీనగర్ డివిజన్‌లోని హరిత అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాలలో చెట్లు పడిపోవడంతో వాటిని స్థానికులు, ఆర్‌డిఎఫ్ సిబ్బందితో కలిసి బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తుడుం లక్ష్మిలు తొలగింపచేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆదేశాల మేరకు అక్కడే ఉండే చెట్లను కొట్టించి పక్కకు తొలగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు బాబన్న తదితరులు పాల్గొన్నారు.

## 60 సెకన్లలో వెబ్‌సైట్ రూపకల్పనకు అవకాశం

**హైదరాబాద్, జూలై 20,ప్రభాతవార్త:**

చిన్న,మధ్యతరహా వ్యాపారసంస్థలు (ఎంఎస్ఎంఈ)డిజిటల్ మార్గంలోకి ప్రవేశించడానికి ఇన్నాళ్లూ అనేక అడ్డంకులు ఉన్నాయి. వారు సొంత వెబ్ సైట్ రూపొందించుకోవాలంటే కష్టంగా ఉండేది. కానీ ఆకష్టాన్ని తొలగించేందుక వీలుగా కేవలం 60సెకన్లలో, అంటే ఒక్కనిమిషంలో ఎస్ఎంఈలు తమ సొంతవెబ్‌సైట్‌ను రూపొందించుకునే అవకాశాన్ని సైట్స్ 60సంస్థ కలిపిస్తుంది. ఈమేరకు గురువారం బంజారాహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో ఈసంస్థను తెలంగాణ ఐటీ, వాణిజ్య పరిశ్రమ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ ప్రారంభించారు. కార్యక్రమంలో టీహబ్ సిఓఓ అనీష్ ఆంథోనీ, సైట్స్ 60 వ్యవస్థాపకులు రాజీవ్ రావులపాటి పాల్గొన్నారు.



బాట సింగారం బయలుదేరిన కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్‌లు

## పోలీసుల వలయాన్ని ఛేదించి
## బాట సింగారం బయలుదేరిన చీరె సుచిత్రా దంపతులు

**బేగంపేట జూలై 20, ప్రభాతవార్త :** అధినాయకత్వం పిలుపు మేరకు బాటసింగారం బాటపట్టిన బీజేపి శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తు అరెస్ట్‌లుచేసారు. అయితే పోలీసుల వలయాన్ని ఛేదించిన రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా, సత్యనారాయణ(శ్రీకాంత్) దంపతులు గురువారం బోయిన్‌పల్లిలోని తమ నివాసం నుంచి బాటసింగారం బయలుదేరి వెళ్లారు. బాటసింగారంలో ఇంకా నిర్మాణం పూర్తికాని డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించేందుకు పెద్దఎత్తున బీజేపి శ్రేణులు తరలి రావాలంటూ కేంద్ర మంత్రి, బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పిలుపు మేరకు నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలి వెళ్లాలని భావించాయి. ఈ క్రమంలో రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ దంపతులు బోయిన్‌పల్లి ఇంటినుంచి పోలీస్ వలయాన్ని ఛేదించుకుని బాటసింగారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా చీరె సుచిత్రా మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు, పేదల కోసం నిర్మిస్తున్న డబుల్ ఇండ్ల పరిశీలనకు వెళుతున్న బీజేపి నాయకులను పోలీసులు హౌజ్ అరెస్ట్‌లు చేసి అడ్డుకోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అరాచక పాలనపై త్వరలో ప్రజల నుంచి సరైన గుణపాఠం తప్పదని చెప్పారు. పోరాటాలను అరెస్ట్‌లతో ఆపాలి అనుకోవడం మూర్ఖత్వం అవుతుందని చీరె సుచిత్రా అన్నారు.

### కురుస్తున్న వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**బేగంపేట జూలై 20, ప్రభాతవార్త :** నగరంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ అన్నారు. గురువారం ఉదయం ఆమె డివిజన్‌లోని బాపూబాగ్‌లో పర్యటించారు. మ్యాన్ హోల్ దెబ్బతిన్న ప్రాంతాన్ని గుర్తించి అక్కడ రక్షణగా గార్డు ఏర్పాటుచేయించారు. ఈ సందర్భంగా సుచిత్రా శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అపమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వాటర్‌వర్క్స్, జీహెచ్ఎంసీతో పాటు విద్యుత్ శాఖాధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షానికి విద్యుత్ స్తంభాలు తడిసి పోవడం వల్ల విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉందని, అలాగే ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో ఎప్పటి కప్పుడు తనిఖీలు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు పలు సూచనలు చేసారు. చెత్త కవర్లను వర్షపు నీటిలో వేయరాదన్నారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న ప్రాంతాల్లో కూడా ఎలాంటి చెత్తా చెదారాలు వేయరాదన్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై నిల్చి ఉన్న నీరు వెళ్లేందుకు వాటర్‌వర్క్స్ సిబ్బంది మ్యాన్ హోల్స్ కవర్స్ తీసిపెట్టే అవకాశం ఉందని, ఇలాంటి సమయంలో చిన్నారులను ఒంటరిగా బయటకు పంపవద్దన్నారు. ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్, బీజేపీ నాయకులు చీరె సత్యనారాయణ, అలియాస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ మేయర్‌ను కలసిన డిప్యూటీ కమిషనర్


డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న నూతన డిప్యూటీ కమిషనర్ సుధాంశ్

**తార్నాక, జూలై 20 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన సుధాంశ్ గురువారం నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మోతె శోభన్‌రెడ్డిని తార్నాకలోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ మేయర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే


ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**జీడిమెట్ల, జూలై 20 ప్రభాతవార్త:** నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వరద ముంపు ప్రాంతాలైన జీడిమెట్ల, గాజులరామారం డివిజన్ల పరిధిలో గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హోమ్స్, గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలాజీ లేఅవుట్, ప్రెస్టీన్ ప్యాలెస్, ఒక్షిత్ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా రానున్న రోజుల్లో అధికారులు అప్రమత్తంగా ఉంటూ వరద నీరు నిలవకుండా చూడాలని, భారీ వర్షాలను ఎదుర్కొనే విధంగా తగిన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం ప్రజలు ఆందోళన చెందవద్దని, ఎలాంటి సమస్యలు ఎదురైనా పరిష్కరించడానికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ కృష్ణచైతన్య,డీఈఈలు భానుచందర్, రూపాదేవి, ఏఈలు సురేందర్‌నాయక్, కళ్యాణ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

### లయబద్ధంగా సినీ సంగీత విభావరి

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** సినీ సంగీత సంస్థ శృతిలయలు నిర్వహణలో సదా ఇన్‌ఫ్రా డెవలపర్స్ సౌజన్యంతో త్యాగరాయ గానసభలో రాగాల పల్లకీలో శృతిలయలు శీర్షికన సినీ సంగీత విభావరి జరిగింది. ఫణి ఓరుగంటి తన తండ్రి టి.కె.శ్రీనివాస్‌తో కలిసి 'భలే మంచి రోజు' పాటను పోటాపోటీగా పాడి ప్రశంసలు అందుకున్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు శతజయంతిఉత్సవాల సందర్భంగా ఉమామాధవి సహ గాయకులు ఆదిత్యరంగన్,పాల్గున్, మాధవి, రఘుపతి, రవి ఆచార్యలతో కలిసి నాటి పాటను మధురంగా ఆలపించారు. 12గంటల పాటు సాగిన 'ఘంటసాల గాన విభావరి'లో శ్రీవేణి, అపర్ణ, శ్వేత, భూషణ్ తదితర గాయనీ గాయకులు 40 మంది అద్భుతంగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో సదా ఇన్‌ఫ్రా డెవలప్పర్స్ అధినేత ఓరుగంటి అనాధాశ్రయం ప్రతినిధులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్, కూచిపూడి నృత్య కళాకారిణి జానకీ శృతి అద్భుతంగా నృత్యప్రదర్శన నిర్వహించారు.

### తన్వీర్‌ను సత్కరించిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి


తన్వీర్‌ను సత్కరిస్తున్న సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఫరిద్దోద్దీన్ తనయుడు మహ్మద్ తన్వీనర్ గురువారం తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్‌గా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన్ని అంబర్‌పేట బిఆర్ఎస్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి బుకె ఇచ్చి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మహేష్‌గంగపుత్ర, జెడి రాహుల్ పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ : మాజీ ఎమ్మెల్యే


కూన శ్రీశైలంగౌడ్ ఇంటి వద్ద పోలీసులు

**పేట్‌బషీరాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** అవినీతికి పరాకాష్ట బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ విమర్శించారు. బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపుమేరకు బాటసింగారంకు వెళ్లకుండా కుత్బుల్లాపూర్ బీజేపి నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి జగద్గిరిగుట్ట, సూరారం, బాచుపల్లి, జీడిమెట్ల, దుండిగల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అంతే కాకుండా మాజీ ఎమ్మెల్యే, బీజేపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్‌ను జీడిమెట్ల పోలీసులు గృహ నిర్బంధం చేసే ప్రయత్నం చేయగా వారి కళ్ళుగప్పి నాంపల్లి బీజేపి కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, డబల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల డొల్లతనం ఎక్కడ బయటపడుతుందోనని పరిశీలించడానికి వెళ్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అరెస్టు చేశారని మండిపడ్డారు. కిషన్‌రెడ్డిని, నాయకులు, కార్యకర్తలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్రానికి లక్షన్నర ఇండ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ నిధులను పక్కదారి పట్టించి పేద ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో నిర్మించిన అరకొర డబుల్ బెడ్‌రూం ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, పేద ప్రజలకు మంజూరు చేసే లోపే కూలిపోయేటట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. పోలీసులు బీఆర్ఎస్ పార్టీకి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని, వారు పార్టీ కండువా కప్పుకోవడం ఒక్కటే తక్కువని ఆగ్రహించారు. ప్రజలను మోసం చేయడం అరెస్టులు చేసినంత సులువుకాదని, ప్రతి పేదవాడికి ఇళ్లు మంజూరు చేసేవరకు పోరాటం కొనసాగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ తగిన గుణపాఠం చెబుతారని, అరెస్టు చేసిన బీజేపి నాయకులు,కార్యకర్తలని భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



పాల్గొన్న శంకరనారాయణ, కార్పొరేటర్ ఇంద్రసేన, సుధారాణి కృష్ణంరాజు

## ఎస్పీ బాలు గానం ప్రాంతాలకతీతం

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** విఖ్యాత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గానం ప్రాంతాలకు అతీతమని హాస్యవధాని, ప్రముఖ పాత్రికేయులు శంకరనారాయణ అన్నారు. త్యాగరాయ గానసభలోని కళాదీక్షితులు కళావేదికలో ప్రగతి మహిళా సామాజిక సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు సుధారాణి కృష్ణంరాజు నిర్వహణలో ఎస్పీబాలుకు నివాళిగా 'స్వరసంగీత ఝరి' పేరుతో గాయనీ గాయకులు సినీగీతాలను ఆలపించారు. ప్రవర్ధమాన గాయనీగాయకులకు అవకాశం కల్పిస్తోందని అన్నారు. తెలుగు భాషలోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళీ, హిందీ ఇలా ఏ భాషలో పాడినా ఎస్పీ ఆ ప్రాంతవాసి అని అనుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంద్రసేన, సర్పంచ్ జ్యోతి చంద్రశేఖర్, ప్రతాప్ మల్లాది, సంస్థ కార్యవర్గ సభ్యుడు అన్వేష్ కుమార్, నాగేందర్, కె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### తనికెళ్ల భరణికి 'డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారం

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** వంశీ ఇంటర్నేషనల్, సుశీలానారాయణరెడ్డి ట్రస్ట్, వేగేశ్న ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, రాజ్యసభ సభ్యుడు, మహాకవి డాక్టర్ సి.నారాయణరెడ్డి 92వ జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత, సినీనటులు, దర్శకులు, నిర్మాత తనికెళ్ల భరణికి 'డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారప్రదానోత్సవ కార్యక్రమాన్ని 24న చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో నిర్వహించబోతున్నట్లు వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు వివరించారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై సత్కరిస్తారని, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈకార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు బొల్లినేని కృష్ణయ్య, సినీదర్శకులు రేలంగి నర్సింహారావు, ఫ్యాక్టరీస్ డైరెక్టర్ బి.రాజగోపాలరావు, సీల్‌వెల్ కార్పొరేషన్ సిఎం బండారు సుబ్బారావు, నంగునూరి చంద్రశేఖర్ పాల్గొంటారన్నారు. ప్రవాస భారతీయఅతిథులుగా సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షుడు వామరాజు సత్యమూర్తి, డాక్టర్ రమ్యారావు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ వైస్‌చైర్మన్ రాజేష్ తోలేటి, ఫస్ట్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ(ఉగాండ) డాక్టర్ వ్యాస కృష్ణ బూరుగుపల్లి, డాక్టర్ విఆర్ఆర్.పద్మజ, రచయిత్రి సాహిత్య జ్యోత్స్న కొలిపాక, గాయకుడు దివాకర్ అన్నదానం హాజరవుతారన్నారు. శివశంకరి గీతాంజలి నేతృత్వంలో 'సినారె సినీగీతాలు–సిరిసిల్ల మానేరు గళాలు' పేరుతో కార్యక్రమం ఉంటుందన్నారు. ఇదే కార్యక్రమంలో గడ్డం నర్సయ్యచే వాయుగానం, ఎడమల శ్రీధర్‌రెడ్డిచే 'కయితికాల బంగారుకడ్డీ' జానపద గానం ఉంటుందన్నారు.

## రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం

### దాసోజు శ్రావణ్‌కుమార్

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** అమ్మవారి కృపవల్ల తిరిగి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో రావడం ఖాయమని బిఆర్ఎస్ హైదరాబాద్ నగర ఇంచార్జ్ దాసోజు శ్రావణ్‌కుమార్ అన్నారు. రామ్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ పూర్వ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నేత రేషం మల్లేష్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలు అంబరాన్నిఅంటాయి. ఈ సందర్భంగా ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పోతరాజుల వీరంగాలు, కళాకారుల నృత్యాలతో మారుమ్రోగింది. బ్యాండ్ మేళాలతో, నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క ప్రాంతాలన్నీ దద్దరిల్లాయి. పెద్దసంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని తిలకించడం విశేషం. రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు ముఠా జయసింహ, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, కల్వగోపి, బుజ్జి వెంకటేశ్వరరావు, బొమ్మిడి వీరాస్వామి, పున్నం ప్రవీణ్, కార్తీక్‌యాదవ్, సిద్దిక్, టక్కర్, ప్రభాకర్, సత్యనారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ.. పారిశుధ్య కార్మికురాలికి గాయాలు

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికురాలిని వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డ సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పారిశుద్ధ్య కార్మికురాలు కవిత ఆ ప్రాంతంలో నడుచుకుంటూ విధులు నిర్వహిస్తుండగా వేగంగా ఓ కారు వచ్చి ఢీ కొట్టడంతో ఆమె తీవ్రంగా పడడంతో వెంటనే అప్రమత్తమైన తోటి కార్మికులు 108కు సమాచారం అందించి వైద్య సేవలను అందించి అక్కడి నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించారు. కాగా ఢీ కొట్టిన కారును ఆపేందుకు ప్రయత్నించినా కూడా తప్పించుకుని వెళ్లారు. సీసీ ఫుటేజీల ద్వారా ఆ కారును గుర్తించి అందుకు కారకుడైన డ్రైవర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.


యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న లక్ష్మీనర్సయ్య, రుద్ర శ్రీనివాస్ తదితరులు

## రాజ్యాధికార సాధనకు ఆగస్టు 13న ఛలో కోరుట్ల

### పద్మశాలి రాజకీయ యుద్ధభేరి నిర్వహణ కమిటీ

**హైదరాబాద్, జూలై 20,ప్రభాతవార్త:** పద్మశాలి రాజ్యాధికార సాధన కోసం ఆగస్టు 13న ఆదివారం లక్షలాది మందితో కోరుట్ల పట్టణంలో పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహించనున్నట్లు నిర్వాహణ కమిటీ కన్వీనర్ బస్వపురం లక్ష్మీనర్సయ్య తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఛలో కోరుట్ల పోస్టర్‌ను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్లలో జరిగే భారీ బహిరంగసభకు రాష్ట్రంలోని పద్మశాలీలు ఇంటికొకరు హాజరుకావాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పద్మశాలీలకు గుర్తింపు, గౌరవం, సమానత్వం కల్పించడం లేదన్నారు. తెలంగాణలో 25 స్థానాల్లో తమ సామాజిక వర్గం నిర్ణయాత్మకంగా ఉందని జనాభా దామాషా ప్రకారం 10ఎంఎల్ఏ, 4ఎంఎల్సి, 3పార్లమెంట్ సీట్లకు అవకాశం కల్పించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ కొండా బాపూజీ, ఆలె నరేంద్ర వంటి వారు ఎన్నో త్యాగాలు చేశారన్నారు. పద్మశాలి యువకుడు సిరిపురం యాదయ్య పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. సమైక్య రాష్ట్రంలో అన్యాయానికి గురైన పద్మశాలీలు మహారాష్ట్ర –షోలాపూర్ ,భీమండి ,జాల్నా, అహ్మద్‌నగర్, నాందేడ్ వంటి ప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. కావున సామాజిక, ఆర్థిక, రాజకీయ అంటరానితనాన్ని రూపుమాపేందుకు ,రాజకీయంగా ఎదుగుదల కోసం ఈయుద్ధభేరి సభను నిర్వహిస్తున్నామని దీనికి అన్ని పార్టీల్లోని పద్మశాలి ప్రముఖులు హాజరవుతారన్నారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సురేందర్, గంగారం, యాదగిరి, మల్లేష్, శ్రీనివాస్, వైభవ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి హరీష్‌రావును కలిసిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి


మంత్రి హరీష్‌రావును కలిసిన అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 20 ప్రభాతవార్త :** మంత్రి హరీష్‌రావును గురువారం సచివాలయంలో అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎడ్ల సుధాకర్ రెడ్డి కలిసిశారు. ఆయన మంత్రిని మర్యాదపూర్వకంగానే కలుసుకున్న ప్రధానంగా అంబర్‌పేట రాజకీయ పరిణామాలపై ప్రస్థావన వచ్చినట్లు సమాచారం. మంత్రిని కలిసినవారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేష్‌గౌడ్, దేవిరెడ్డి విజితారెడ్డి, ఎం.జనార్ధన్, జెడి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గోల్కొండ బోనాలు

**మెహిదీపట్నం, జూలై 20, ప్రభాతవార్త :** గోల్కొండ బోనాల ఉత్సవాలు ముగిసాయి. ఆషాడమాస బోనాల ఉత్సవాలలో భాగంగా గోల్కొండ జగదాంబిక అమ్మవారికి గత నెల 22న తొలి బోనాన్ని సమర్పించిన భక్తులు గురువారంతో 9 పూజలను నిర్వహించారు. ఆది, గురువారాలలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో స్థానిక పరిసర ప్రాంతాలనుంచే గాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం అమ్మవారికి 9వ చివరిపూజను నిర్వహించినట్లు దేవాలయ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఆరెల్ల జగదీష్ యాదవ్, ఈఓ శ్రీనివాస్‌రాజులు తెలిపారు. ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా భక్తులు పెద్ద రాకపోగా, వచ్చినటువంటి భక్తులు మాత్రం వర్షంలో తడుస్తూనే అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ ఆరెల్ల జగదీష్ యాదవ్ మాట్లాడుతూ.. జగదాంబిక అమ్మవారి బోనాల ఉత్సవాలను నెల రోజులలో 9 పూజలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ వివిదశాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాటు చేశామన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా సహకరించిన మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచంలోనే ప్రాచుర్యం పొందిన భారతీయ కళలు

### న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా. ఎం.జగన్నాథ్


నృత్యంగణలో జాతీయ అంతర్జాతీయ కళాకారిణుల ప్రదర్శనల్లోని దృశ్యం

**రవీంద్రభారతి, జూలై 20 ప్రభాతవార్త :** భారతదేశ శాస్త్రీయ సంప్రదాయ,జానపద కళలు ప్రాచీనకాలం నుండి ఎంతో ప్రాచుర్యాన్ని పొందాయని న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా. ఎం.జగన్నాథం అన్నారు. దేశంలోని ప్రతీ రాష్ట్రానికి ప్రత్యేక కళలున్నాయని, దేశ విదేశీ కళలను ఒక వేదిక మీదకు తీసుకొచ్చి ప్రదర్శింపజేసి కళల ద్వారా సమైక్యతను పెంపొందింపజేసేందుకు విశేష కృషిచేస్తున్న సింగిడి సంస్థను, డైరెక్టర్ డా. విశ్వకర్మ డిఆర్‌కెను, ప్రదర్శనల్లో అద్భుత ప్రదర్శనలిచ్చిన కళాకారులను ఆయన అభినందించారు.కళలు కాణాచి తెలంగాణ అని, కళలు మానసిక ఉల్లాసాన్ని, చైతన్యాన్ని, ఉత్తేజాన్ని, శారీరక శక్తిని చేకూరుస్తాయని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ప్రముఖ సాంస్కృతిక సంస్థ సింగిడి ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ విశ్వకర్మ డి.రమేష్ కుమార్ నేతృత్వంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో భారతీయ సంప్రదాయ శాస్త్రీయ, సంప్రదాయ నృత్యసమ్మేళనం నృత్యంగణ నేత్రపర్వంగా నిర్వహించబడింది. ఇందులో కెనడాకు చెందిన మేరీ ఇలన్ గోవన్ భరతనాట్యం, స్కాట్లాండ్‌కు చెందిన శ్రీలక్ష్మి, శ్రీనిధిలు కూచిపూడి నృత్యం, ఝార్ఖండ్ గీతాంజలిచే సెరైకెలా చావు, కేరళ ఆతిరనందన్‌చే కథాకళి, మంగళూర్ రెమోనాచే యక్షగాన నృత్యప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శింపబడి హాజరైన అశేష కళాప్రియులను మంత్రముగ్ధులను చేశాయి. డా. విశ్వకర్మ డిఆర్‌కె అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన డా. ఎం.జగన్నాథం, సిరికొండ మధుసూదనాచారిలు గౌరవ అతిథి ఆచార్య గౌరీశంకర్, సింగిడి అంతర్జాతీయ ప్రతినిధులు అంజనా రాజపక్షే శ్రీలంక; కిషోర్ ఇటలీ; శ్రీదేవి మలేషియా; డా. విశ్వకర్మ డి.కెతో కలిసి కళాకారిణులను ఘనంగా సత్కరించారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ స్థానిక, విశాఖ నగర కళాకారుల ప్రదర్శనలను జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించారు.


రోడ్డుపై విరిగిపడ్డ చెట్లు

## వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం..

### లోతట్టు ప్రాంతాలు జలమయం, రోడ్లపై విరిగిపడిన చెట్లు

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 20, ప్రభాతవార్త :** మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకారణంగా కూకట్‌పల్లి ప్రాంతంలో ప్రజల జనజీవనం అస్తవ్యస్తమైంది. వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవడంతోపాటు కొన్ని ప్రాంతాల్లో సెల్లార్‌లోకి నీరు వెళ్లడంతో అపార్ట్‌మెంట్ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. కూకట్‌పల్లి, కెపిహెచ్‌బికాలనీ, వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, బాలానగర్, మూసాపేట్, ఫతేనగర్ తదితర డివిజన్‌ల పరిధిలోగల కాలనీ, బస్తీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వివేకానందనగర్ ఏఎస్‌రాజు కాలనీలో గాలులకు చెట్టు కొమ్మలు విరిగిపడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అంతేకాకుండా విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద భారీ వర్షం కారణంగా మురుగునీరు రోడ్లపైకి చేరడంతో వై జంక్షన్ వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని గోవింద్ హోటల్ దగ్గర రోడ్డుపై వర్షపు నీరు చేరడంతో ట్రాఫిక్ పూర్తిస్థాయిలో స్తంభించిపోయింది. మరో రెండు రోజుల ఇలాగే వర్షం పడితే ప్రజలు మరింత ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### బిజెపి నేత నర్సింగ్‌రావు మృతి.. పరామర్శించిన వద్దేపల్లి

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 20, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట ప్రాంతానికి చెందిన లీడర్ ఎం.నర్సింగ్‌రావు బుధవారం సాయంత్రం మృతి చెందారు. గురువారం హౌస్ అరెస్ట్ అయిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు విషయం తెలియగానే వెంటనే వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి పోలీసులు వద్ద ప్రత్యేక అనుమతులను తీసుకుని, కార్యకర్తలతో కలిసి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అంతేకాకుండా నర్సింగరావు కుటుంబానికి అండగా ఉంటామని వద్దేపల్లి రాజేశ్వరరావు భరోసా ఇచ్చారు.

### అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 20, ప్రభాతవార్త :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ ఫేస్ 1లో ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పర్యటించి వాతావరణ మార్పుతో వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీజన్ మార్పుతో వాతావరణంలో వచ్చే సూక్ష్మక్రిముల కారణంగా వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలతో పాటు గుంతలు,కూలర్స్, పూలకుండిలో, డ్రమ్ములు, టైర్లు, పగిలిపోయిన ప్లాస్టిక్ బకెట్లు, మట్టికుండలలో ఎక్కువ రోజులు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్‌అలీ మున్నా, బి.వెంకటేష్‌గౌడ్, పోశెట్టిగౌడ్, మహేష్, ప్రశాంత్, నరసింహులు, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివాసం ప్రమాదకరం

**సికింద్రాబాద్, జూలై 20 ప్రభాతవార్త :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకునేలా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు అధికారుల వెంటే ఉండి ప్రజలకు అండగా నిలిచారు. అంతేకాకుండా శిథిలావస్థకు చేరిన, కూలడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లల్లో ఎవరూ ఉండకుండా వారిని అప్రమత్తం చేశారు. కృష్ణానగర్, బోలక్‌పూర్, వక్ఫ్‌బోర్డు, రైల్‌కళ్యాణ్, సుందర్‌నగర్‌లలో పర్యటించి పాతబడిన ఇండ్లల్లో ఉండడం ప్రమాదకరమని వారికి అవగాహన కల్పించారు. అలాంటి నివాసాలలో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. లోతట్టు ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ వరదనీరు నిలిచి ఉంటే వెంటనే అధికారులకు తెలియజేసి నీరు నిలువుండకుండా సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యాక్రమంలో కొత్తురు వెంకటేష్, శివకుమార్, షాయద్‌బాయ్, జావిద్‌బాయ్, ఆయా బస్తీల ప్రజలు పాల్గొన్నారు.

### మోసపూరిత ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలి : ఎడి

**జీడిమెట్ల,, జూలై 20 ప్రభాతవార్త:** విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే విద్యుత్‌ను నిలిపివేస్తామని కంపెనీలకు వస్తున్న తప్పుడు మెసేజ్‌లను నమ్మి వినియోగదారులు మోసపోకూడదని జీడిమెట్ల ఏడి బాలకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.ఫేక్ ఆప్‌ల ద్వారా వినియోగదారుల ఫోన్లకు విద్యుత్ బిల్లు గడువు ముగుస్తుందని, వెంటనే కట్టాలని అలా కట్టని పక్షంలో విద్యుత్ నిలిపివేస్తామని వస్తున్న మెసేజ్‌లను నమ్మ కూడదని, ఒక వేళ అలాంటి మెసేజ్‌లు వస్తే విద్యుత్ కార్యాలయానికి వచ్చి సరిచూసుకొని బిల్లును కట్టాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించే ముందు ఒకసారి సరిచూసుకోని చెల్లించాలని, మోసగాళ్ళ వలలో పడకూడదని వినియోగదారులను హెచ్చరించారు.

### హైదరాబాద్‌లో కంప్యూగ్రా : సీఈఓ రామ్మోహన్ వేదాంతం

**నాంపల్లి, జూలై 20 ప్రభాతవార్త :** అమెరికా న్యూజెర్సీకి చెందిన కంప్యూగ్రా సిస్టమ్స్, కంప్యూగ్రా సాఫ్ట్‌వేర్ ఇండియా హైదరాబాద్‌లోని భారతీయ ప్రాంతీయ కార్యాలయం నుండి కార్యకలాపాలను విస్తరించనున్నట్లు తెలిపిన సీఈఓ రామ్మోహన్ వేదాంతం భారతదేశంలో సిబ్బందిని రెండింతలు చేసి 5.5కోట్ల టర్నోవర్ లక్ష్యంగా వంద మిలియన్ల డాలర్ల ఐటి గ్రూప్‌ను నిర్మించాలనే విజన్‌కు విస్తరణ ప్రణాళికలను రూపొందించినట్లు ప్రకటించారు. తమ గ్రూప్ ప్రస్తుతం ఐటి సేవలు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, డిజైన్ అండ్ డెవలప్‌మెంట్, మైక్రోసర్క్యూట్‌లు, కాంపోసెంట్లు, మాడ్యూల్ సబ్‌సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ బోర్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, సిస్టమ్ ఇంటిగ్రేషన్‌లను అందిస్తోందని, వీటితోపాటు ఎలక్ట్రానిక్స్, అనుబంధ ఇంజనీరింగ్, ఇప్పుడిప్పుడే బహుళ ప్రాచుర్యం పొందుతున్న కొత్త రంగాల్లోకి దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా విభిన్న వ్యాపారరంగాలకు ఎంటర్‌ప్రైజ్–వైడ్‌సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అందించడంలో ప్రత్యేకతను సంతరించుకొన్నట్లు రామ్మోహన్ పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంలో ఐటి వృత్తిపరమైన సేవలు, ఎలక్ట్రానిక్ భాగాలు, నిపుణులు, సాఫ్ట్‌వేర్ అభివృద్ధిని అందిస్తున్నట్లు, అక్కోడిస్ ఇండియా, జీఈ యుఎస్ఏతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూగ్రా ఇండియా డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సిరివెన్నెల సమగ్ర సినీ సాహిత్య సంపుటాలు,

## 'బహుజన శతకం' గ్రంథాల ఆవిష్కరణ

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** 'తానా' మహాసభలు తెలుగు జాతి ఔన్నత్యం, ఔచిత్యాన్ని సమున్నతంగా ఆవిష్కరించాయని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. 'తానా' ఆధ్వర్యంలో అమెరికాలో ఫిలడెల్ఫియాలో నిర్వహించిన తానా సదస్సులో సాహిత్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూరను ఇట్క్లా (అంతర్జాతీయ తెలుగు సంఘం) అధినేత, సంస్కృతి రత్న డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో అమెరికాలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సిరివెన్నెల సమగ్ర సినీ సాహిత్య సంపుటాలు, 'బహుజన శతకం' పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ తానా మహాసభలో ఈసారి సామాజిక న్యాయకోణంలో బహుజనవాదంపై సమాలోచన, సిరివెన్నెల సమగ్ర సినీ సాహిత్యం సంపుటాలు నిర్వహించడం గొప్పగా ఉందన్నారు. ప్రపంచంలోని తెలుగువారంతా ఒక్కటే అని చాటి చెప్పి, సమైక్యపూరితంగా నినదించడంలో 'తానా' మహాసభలు నిదర్శనంగా నిలిచాయన్నారు.


సిరివెన్నెల సమగ్ర సినీ సాహిత్య సంపుటాలు, 'బహుజన శతకం' పుస్తకాలను ఆవిష్కరించిన దృశ్యం



మైలార్‌దేవ్‌పల్ల కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని హౌజ్ అరెస్ట్ చేసిన పోలీసులు



కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు హౌస్ అరెస్ట్



కొంతం దీపికను హౌజ్ అరెస్టు చేసిన మారేడ్‌పల్లి పోలీసులు

# బిజెపి నాయకుల గృహ నిర్బంధం

**మైలార్‌దేవ్‌పల్లి, జూలై 20 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి పిలువు మేరకు బాటసింగారంలోని డబుల్ బెడ్‌రూంల కొరకై నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్‌తో కల శ్రీనివాస్‌రెడ్డితోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న బిజెపిని గృహ నిర్బంధాలతో అడ్డుకోలేరని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మోండా డివిజన్ కార్పొరేటర్...**

**అడ్డగుట్ట, జూలై 20 ప్రభాతవార్త:** డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కెటాయింపుల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న దోరణికి గల కారణాలను తెలుసుకునేందుకు కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పిలుపు మేరకు గురువారం బాట సింగారంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పర్యవేక్షించేందుకు తలపెట్టిన కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మారేడ్ పల్లిలో నివాసం ఉంటున్న మోండా డివిజన్ కార్పొరేటర్‌ను మారేడ్‌పల్లి పోలీసులు ఆమెను హౌజ్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దీపిక మాట్లాడుతూ బిజెపి తలపెట్టిన కార్యక్రమాలను విచ్ఛిన్నంచేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేయకుండా బిజెపి నాయకులను, అభిమానులను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్, వీరవర్ధన్ గౌడ్, చిన్నవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు...**

**తార్నాక, జూలై 20ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావును తార్నాకలోని ఆయన నివాసంలో ఓ.యూ పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. బాటసింగారం డబుల్ బెడ్‌రూం ఇండ్ల పర్యవేక్షణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపు నిచ్చిన నేపథ్యంలో రాంచందర్ రావు ఆయన నివాసం నుంచి బయటకు వెళ్లకుండా పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ కొన్ని లక్షల మంది డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం ఎదిరిచూస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అక్రమ అరెస్టులకు సీఎం కేసీఆర్ నిరంకుశ పాలనే నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదున్నర



రామన్‌గౌడ్, మహాలక్ష్మిలను హౌస్ అరెస్టు చేస్తున్న పోలీసులు

సంవత్సరాల నుంచి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తానని ప్రజలను మభ్యపెడుతూ వస్తుందని ఆరోపించారు.

**గాంధీనగర్ కార్పొరేటర్...**

**చిక్కడపల్లి, జూలై 20 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో తలపెట్టిన 'బాట సింగారం డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళ పరిశీలన' పిలుపు కార్యక్రమానికి బయలుదేరిన గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ కుమార్‌తో సహా బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ కుమార్‌లను ముషీరాబాద్ పోలీసులు గురువారం హౌజ్ అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్ నేతృత్వంలో ఎస్ఐలు కృష్ణ, కానిస్టేబుల్ రమేశ్, అఫ్రోజ్, హోంగార్డు సుజాతమ్మ తదితరులు గృహనిర్బంధం చేశారు. రాష్ట్రంలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినప్పటికీ, ఇళ్ళను నిర్మించకుండా మోసం చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్బంధం దుర్మార్గమని కార్పొరేటర్ పావనీ వినయకుమార్ విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కూడా పరిశీలించేందుకు అవకాశం ఇవ్వకపోవడమేకాక అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఈ చర్యలు నిజామ్ నియంతృత్వ విధానాలకు అద్దం పడుతుందని, ఇది కెసిఆర్ నియంత పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సికింద్రాబాద్ నియోజకవర్గ నేతలు...**

**సికింద్రాబాద్, జూలై 20 ప్రభాతవార్త :** గురువారం ఉదయం బాటసింగారం డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించడం కోసం ఇంటినుంచి బయలుదేరడానికి సిద్దంగా ఉన్న బీజేపీ సికింద్రాబాద్ నియోజకవర్గం నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్‌పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందో తెలిపేందుకు బాటసింగారం డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి బట్టబయలు చేసేందుకు బీజేపీ ఆదేశాల మేరకు సిద్దమవ్వగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మరికొంత మంది బీజేపీ నేతలను అరెస్ట్ చేసి ఆయా పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. వారిని మధ్యాహ్నం వరకు పోలీస్‌స్టేషన్‌లలోనే ఉంచి అనంతరం సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు. బీఆర్ఎస్ ఇలాంటి విధానాలకు పాల్పడడం సముచితం కాదని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికలలో ప్రజలే వీరికి తగిన గుణపాటం చెబుతారని తెలిపారు.



మహంకాళి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తిని....

**కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇన్‌చార్జీ మాధవరం కాంతారావు**

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 20, ప్రభాతవార్త :** కూకట్‌పల్లి బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారవును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూముల పేరుతో ఆశ చూపి 9ఏళ్ళుగా దగా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను నిలదీసేందుకు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి బాటసింగారంలో అసంపూర్తిగా మిగిలిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించేందుకు గురువారం భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరిన నేపథ్యంలో కిషన్‌రెడ్డికి మద్దతుగా మాధవరం కాంతారావు కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలతో పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొనేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో తెల్లవారు జామున 5గంటలకు కూకట్‌పల్లి పోలీసులు కాంతారావుని హౌస్ అరెస్ట్ చేశారు. ఈ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు.



మాజీ ఎమ్మెల్సీ రాంచదర్‌రావును బయటకు వెళ్లకుండా అడ్డుకుంటున్న పోలీసులు

**నిజాం నిరంకుశ నియంతృత్వ పాలనకు అద్దం:రామన్‌గౌడ్**

**హైదరాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్యని, అన్యాయమని, ఈ చర్య నిజాం నిరంకుశ నియంతృత్వ పాలనకు అద్దం పడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్, హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి దుయ్యబట్టారు. తమను చూసి గురువారం తెల్లవారు ఝామున 5 గంటలకే పోలీసు అధికారులు ఇంటికి వచ్చి హౌస్ అరెస్టు చేయడం సిగ్గుమాలిన, పిరికిపంద చర్యగా వారు వర్ణించారు. ప్రభుత్వ, పోలీసుల దమన కాండాలను వారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో లక్షలాదిగా డబుల్ బెడ్‌రూంలు కట్టిస్తామని ప్రజలను మోసం చేసి, మభ్యపెట్టిన బిఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బిజెపి పూనుకుంటే ప్రభుత్వం అరెస్టుల పరంపర కొసాగించడం దుర్మార్గమన్నారు. డబుల్ బెడ్‌రూంల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఇళ్లను నిర్మించకుండా నిధులను ఎంచేసిందో ప్రజలకు చెప్పాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే నిర్బంధాలు, అరెస్టు చేయడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని వారు ధ్వజమెత్తారు. ప్రజలు త్వరలోనే సిఎం కెసిఆర్ నియంత పాలనకు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని వారు హెచ్చరించారు.

## పాతబస్తీలో ప్లాస్టిక్ దినోత్సవం

### అవగాహన ర్యాలీ

**చార్మినార్, జూలై 20 ప్రభాతవార్త :** పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులను నిషేదించాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడానికి విద్యార్థులు, యువత నడుం బిగించాలని ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్.రాజ్‌నారాయణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం గౌలిపురలోని జ్ఞాన భారతి మోడల్ హైస్కూల్‌లో జాతీయ ప్లాస్టిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంరా ్యలీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగా ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించటానికి విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం దాదాపు నాలుగు వందల కోట్ల ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం జరుగుతున్నదని, వాటిలో అధిక శాతం ఒకేసారి ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లు వల్ల నగరంలో పరా ్యవరణానికి పెనుముప్పుగా మారిందని తెలిపారు. ప్రజలు వెంటనే పర్యావరణానికి ముప్పు వున్న ప్లాస్టిక్ బ్యాక్‌లకు బదులు గుడ్డసంచులు వాడలన్నారు. ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తం రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గోశాల ఫెడరేన్ గౌరవ అధ్యక్షులు మహేష్ కుమార్ అగర్వాల్‌ను శాలువ కప్పి మెమోంటోను ప్రదానం చేసి సన్మానించారు.

ఈ కార ్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త వి.ప్రభాకర్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.రాజ్‌నారాయణ్ ముదిరాజ్, పాతబస్తీ తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్.రామకృష్ణ, సంఘ సేవకులు అన్నారావు కులకర్ణి, శ్యామ్‌రావు ముదిరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.



బిఆర్‌ఎస్‌లో చేరిన బిజెపి సీనియర్ నాయకుడు పడకంటి బ్రహ్మాచారికు గులాబి కండువ కప్పుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

## బిఆర్‌ఎస్‌లో చేరిన పడకంటి బ్రహ్మాచారి

**హైదరాబాద్, జూలై 20 ప్రభాతవార్త :** సీనియర్ బిజెపి నాయకుడు పడకంటి బ్రహ్మాచారి గురువారం బిఆర్‌ఎస్‌లో చేరారు. గురువారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బ్రహ్మాచారికి గులాబి కండువ కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ అంబర్‌పేటలో జరుగుతున్న అభివృద్ధి, కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి స్వచ్ఛందంగా బిఆర్‌ఎస్‌లో చేరేందుకు అన్ని పార్టీల నుంచి నాయకుడు వస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అంబర్‌పేటలో మరోసారి గులాబి జెండాను ఎగురవేస్తామని చెప్పారు. అందుకు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. బిఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులకు పాతవారితోపాటు సమానంగా ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. పడకంటి బ్రహ్మాచారి మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని అంబర్‌పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభావితమై బిఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, పార్టీ నాయకులు జాఫర్, లవంగం ఆంజనేయులు, మల్లేష్‌యాదవ్, అతిక్, మహేష్ ముదిరాజ్, జమీల్, నాగరాజు, సంతోష్‌చారి పాల్గొన్నారు.

## నిర్మానుష్య ప్రదేశంలో ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**గచ్చిబౌలి, జూలై 20 ప్రభాతవార్త :** నిర్మానుష్య ప్రదేశంలో చెట్టుకు ఉరి వేసుకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కరవాణి గ్రామానికి చెందిన శివకుమార్ కుంతే(21) బ్రతుకుదెరువు కోసం గతకొన్ని రోజుల క్రితం నగరానికి వలస వచ్చాడు. ఐటి కారిడార్ పరిధిలోని గౌలిదొడ్డి కేశవనగర్‌లో నివాసం ఉంటూ విప్రో చౌరస్తా వద్ద ఉన్న మంత్రి అపార్టుమెంట్స్‌లో హౌజ్‌కీపింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో పాటు తనకు ఉన్న వ్యక్తిగత సమస్యలతో తీవ్ర మనోవేధనకు గురవుతున్నాడు. ఈక్రమంలో గురువారం ఉదయం 8 గంటల ప్రాంతంలో నివాసం ఉంటున్న కేశనగర్‌కు సమీపంలోని మైహోం క్రిష్ అపార్టుమెంట్ల వెనుక భాగంలో ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి వెళ్లాడు. అక్కడ ఉన్న ఓ చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం విషయం గమనించిన స్థానికులు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**సుగుణ స్టీల్ ఫ్యాక్టరీలో క్రేన్ పడి వ్యక్తి మృతి**

**పరిగి జూలై20,ప్రభాతవార్త :** పరిగి మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి దగ్గర ఉన్న సుగుణ స్టీల్ ఫ్యాక్టరీలో స్టీల్ లోడ్ చేస్తుండగా క్రేన్ పైన పడి ధారుర్ మం డల చింతకుంట గ్రామానికి చెందిన డ్రైవర్ రాములు మృతి చెందాడు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని కుటుంబం సభ్యులు ఆరోపించారు. మాకు న్యాయం జరగాలని కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి అక్కడే బైఠయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సుగుణ స్టీల్ ఫ్యాక్టరీలో ఇంతకుముందు కూడా చాలా అఘాత్యాలు జరిన ఎవరు పట్టించుకోవడం లేదని ఇక్కడ స్టీల్ ఫ్యాక్టరీ ఉన్నందువల్ల కాలుష్యానికి గురి అయ్యి ప్రజలు అనేక వ్యాధుల బరిన పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం

### ఇబ్బందులు ఎదుర్కొన్న కాలనీ ప్రజలు, కాలనీ వాసులు

**కంటోన్మెంట్, జూలై 20 ప్రభాతవార్త:** సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలో ్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న బారీ వరా ్షలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమైయ్యాయి. రోడ్లు, డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. బారీ వర్షా ల కారణంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రోడ్లు, వివిధ కాలనీలో ్లని రోడ్లన్నీ వరదనీటితో జలమయం కావడంతో దారేదో, గొయ్యేదో తెలియక వాహన చోదకులు ప్రమాదాల బారిన పడ్డారు.

**జలమయమైన రైల్ నిలయం అంబేద్కర్ నగర్ . . .**

కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్ బారీ వర్షానికి ముంపునకు గురైంది. ఎత్తు ప్రాంతాలైన ఈస్ట్ మారేడ్‌పల్లి, టీచర్స్ కాలనీ, సెయింట్‌జాన్స్ చర్చి, సంగీత్ చౌరస్తాల నుంచి వచ్చే వరద నీరు అంబేద్కర్ నగర్‌లోకి ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరదనీరంతా ఇండ్లలో ్లకి ప్రవహించడంతో నిత్యవసర సరుకులు, బట్టలు, వంట పాత్రలు, విలువైన వస్తువులన్నీ వరదనీటిలో కొట్టుకుపోయాయని బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ బత్తుల నారాయణ తెలిపారు.

**ముంపునకు గురైన 6వ వార్డు ప్రాంతాలు . .**

కంటోన్మెంట్ 6వ వార్డులోని హర్ష వర్ధన్ కాలనీ, రామ్ రెడ్డి కాలనీ, భారత్ అవెన్యూ కాలనీ, సీతారామ్‌పూర్, సాయిబాబా కాలనీ, శ్రీనివాస్ కాలనీ, గణేష్ కాలనీ, సంచారపురి కాలనీ పరిసర ప్రాంతాలన్నీ జలమయమైయ్యాయి. వరదనీరు కాలనీలోకి ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ ఆయా కాలనీలో ్ల పర్యటించి వరదనీరు సాఫీగా పోయేందుకు చర్యలు చేపట్టారు.

**నూతన ఎస్ఐగా కాశీనాథ్ బాధ్యతలు స్వీకరణ**

**పెద్దేముల్, జూలై 20, ప్రభాతవార్త :** పెద్దేముల్ నూతన ఎస్ఐగా కాశీనాథ్ గురువా రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న పోలీస్‌లకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో ప్రజలకు ఎలాం టి సమస్యల ఉన్న పోలీస్ స్టేషన్ మొబైల్ నంబర్ 8712670053 నంబర్‌కు ఫిర్యాదు చేసి తమ సమస్యను వివరించగలరని ఎస్ఐ కాశీనాథ్ కోరారు.


**IN THE COURT OF THE HON'BLE ADDL. JUDGE-CUM-VI SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT:: HYDERABAD**
**E.P.NO. 1 OF 2020**
**IN**
**O.S.NO. 1438 OF 2009**

**Between:**
M/s.Shriram Chits Pvt.Ltd.
Sanath Nagar Branch.
**...Decree-Holder.**
**And**
1. Mr.A.Lakshmikanth Reddy and Others.
**...Judgment-Debtors**

To,
1. (JDR.No.1) : Mr.A. Lakshmikantha Reddy S/o. A.Raja Reddy, aged about 42 years, Occ: Business, R/o. H.No.8-2-1/5, Pratap Nagar, Srinagar Colony, Near Axis Bank, Panjagutta, Hyderabad.

Please take notice in the above said E.P. is filed against you for recovery of **Rs.3,65,684/- (Rupees Three Lakhs Sixty Five Thousand Six Hundred and Eigty Four Only)** by way of attachment of Immovable Property of E.P. Schedule, and the same is posted on **01-08-2023** for your appearance. Hence you are hereby called upon to appear either in person or through Advocate on **01-08-2023** at 10.30 a.m. before the Hon'ble Court, on that day the case will be heard and decided as per law.

**(BY ORDER OF THE COURT)**
**M.SHIVA SHEKAR**
**(AP1179/90)**
**M.CHANDRA SEKHAR**
Advocates.
R/o. H.No.11-3-664/191,
Parsigutta, Sec-Bad.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
GHMC

నిట్ నం. **16/SE/KPZ/GHMC/2023-24 తేదీ:18.07.2023**
నిట్ నం. పైన పేర్కొన్నది. పనిపేరు: సిసి రోడ్. అంచనా మొత్తం/ECV (రూ.లక్షలలో): 72.50. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 19.07.2023 మ.02.00గం. 24.07.2023 మ.02.00గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం. SE/KPZ,GHMC, 9989930363.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, కూకట్‌పల్లి జోన్, GHMC
**DIPR.No.4492-PP/CL/Advt/1/2023-24 తేదీ: 20.07.2023**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR, RANGA REDDY.DISTRICT: T.S.**
**DISPUTE.NO: 476 OF 2019.**
**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd.,** Vikarabad Branch, Rep by it's G.P.A. Holder cum Divisional Manager, Mr.B.Bhaskar, S/o, Raghava Reddy, aged about: 45 years.
**... DISPUTANT**
**AND**
1. Mr. B.LAXMA REDDY, S/o. Konda Reddy about; 35yrs, Occ: Business (Fertilizers M/s Sangameshwara Agencies) at , R/o. H.No. 1-20/1, Chinchalpet (Vil), Nawabpet (Mdl), Vikarabad Dist.,
2. Mr. Bhagavan Krishna, S/o. Bhasker, Aged about: 45yrs, Occ: Language Pandith Gr-II ZPHS Manneguda Vil, Vikarabad Mdl(,Emp Code ::1443594), R/o. H.No:,4-1-347/A3 APHB colony, Vikarabad Vil &Mdl , Vikarabad Dist.
3.Mrs .Urmila, W/o. Venkat Reddy.b, Aged about: 34yrs, Occ: Secondary Grade Teacher at Chinchalpet Vil , Nawabpet Mdl, Vikarabad Dist. R/o.H.No. 2-118, Chinchalpet Vil,Nawabpet (Mdl), Vikarabad Dist.,
4.Mrs.Sangeetha Reddy.M, S/o Gopal Reddy.M ,Aged about:33 Yrs, Occ: Business (M/s Shiva Traders At Mominpet Vil,&Mdl .R/o H.No:3-36 Mominpet, Vil&Mdl RangaReddy Dist .
**.....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery Rs.36,906-00(Tirty Six Thousand Nine Hundred and Six Only) posted to Date: 01-08-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Ranga Reddy.DISTRICT. IInd Floor,Sony Complex ,Narayana College Building, Prashanth nagar,I.E. Kukatpally. AT:RANGA REDDY.DIST. at 11-00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.
**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR**
**K.MADHAVA REDDY.**
B.A,L.L.B.
(Advocate) AP/2594/93.
PLOT.NO.614,S.K.D NAGAR
VANASTHALIPURAM,
RANGA REDDY. DIST.
**CELL.NO.99483342490.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR, RANGA REDDY.DISTRICT: T.S.**
**DISPUTE.NO: 477 OF 2019.**
**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd.,** Vikarabad Branch,Rep by it's G.P.A. Holder cum Divisional Manager,Mr.B.Bhaskar, S/o, Raghava Reddy, aged about: 45 years.
**... DISPUTANT**
**AND**
1. Mr.B.Ambaiah, S/o. B.Nagappa, Age about; 47yrs, Occ: Business (Solapur Cut piece Center ) At Tandur Mdl, Vikarabad Dist, R/o. H.No. 8-5-101,Old Tandur I (Mdl), Vikarabad Dist.,
2. Mr.M.Rachappa , S/o. Bannappa, Aged about:55yrs, Occ:Head Master at S K H S AT Tandur ,RangaReddy Dist .R/o. H.No.6-3-52/2,Subhash Nagar, Tandur Mdl, Vikarabad Dist.
3.Mr .Susheelkumar shinde , S/o. Srihari , Aged about: 49yrs, Occ:Sr Asst in Executive Engineer pr sub Divison Office (Emp id 1464842) at Vikarabad, Vikarabad Dist. R/o.H.No. 6-8-61/20A,Gandhi Nagar , Tandur Mdl, Vikarabad Dist.,
4.Mrs.G.Swetha , D/o G.Bheem Reddy, Aged about:31 Yrs, Occ: Physical Education Teacher at Indur Vil, Peddemul Mdl, Emp Code::1464911 .R/o H.No:2-63, Mambapur Vill,, Peddemul Mdl, RangaReddy Dist .
**.....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery Rs.30,479-00 (Thirty Thousand Four Hundred And Seventy Nine Only)posted to Date: 01-08-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Ranga Reddy.DISTRICT. IInd Floor,Sony Complex ,Narayana College Building, Prashanth nagar,I.E. Kukatpally. AT:RANGA REDDY.DIST. at 11-00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.
**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR**
**K.MADHAVA REDDY.**
B.A,L.L.B.
(Advocate) AP/2594/93.
PLOT.NO.614,S.K.D NAGAR
VANASTHALIPURAM,
RANGA REDDY. DIST.
**CELL.NO.99483342490.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR, RANGA REDDY.DISTRICT: T.S.**
**DISPUTE.NO: 479 OF 2019.**
**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd.,** Vikarabad Branch, Rep by it's G.P.A. Holder cum Divisional Manager,Mr.B.Bhaskar, S/o, Raghava Reddy, aged about: 45 years.
**..... DISPUTANT**
**AND**
1. Mr. K.Shenkar , S/o. Devula Naik, Age about;59 yrs, Occ: Business (Bricks Business & Agriculture )at, Kulkacherla (Vil) & (Mdl), RangaReddy Dist R/o. H.No. 10-8-30, Kulkacherla (Vill)&( Mdl), Rangareddy Dist.
2. Mr. P.Gangaiah S/o. P.Bhadraiah, Aged about: 47 yrs, Occ: School Assistant in zphs High School at Kolkonda (Vil)&(Mdl), Mahaboob Nagar Dist. R/o. H.No: 4-5,Pulicharla Kunta Tanda, Lagucherla (Post), Bomraspet (Mdl), Mahaboob Nagar Dist .
3. Mr.V.Shivaji, S/o. Hanmaya Naik, Aged about: 38 yrs, Occ: Secondary Grade Teacher P.S Dasyanaik Thanda, Kulkacharla (Vil)& (Mdl),RangaReddy Dist, R/o. H.No:1-77 Gopya Naik Thanda, Bandayelkacherla (Vil) &(mdl), Rangareddy Dist.
Mr.V.Shankar, S/o. V.Chandra Naik Age about; 38 yrs, Occ: Secondary Grade Teacher at BotyaNaik Tanda, Kulkacharla (Mdl). RangaReddy Dist R/o. H.No. 2-21,Gopya Naik Tanda, Bandayelkacherla (Vil)&(Mdl), RangaReddy Dist.
**.....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery Rs.88,300-00 (Eight Eight Thousand Three Hundred Only) posted to Date: 01-08-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator Ranga Reddy.DISTRICT. IInd Floor,Sony Complex ,Narayana College Building, Prashanth nagar,I.E. Kukatpally. AT:RANGA REDDY. DIST. at 11-00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.
**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR**
**K.MADHAVA REDDY.**
B.A,L.L.B.
(Advocate) AP/2594/93.
PLOT.NO.614,S.K.D NAGAR
VANASTHALIPURAM,
RANGA REDDY. DIST.
**CELL.NO.99483342490.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR, RANGA REDDY.DISTRICT: T.S.**
**DISPUTE.NO: 718 OF 2020.**
**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd.,** Vikarabad Branch,Rep by it's G.P.A. Holder cum Divisional Manager,Mr.B.Bhaskar, S/o, Raghava Reddy, aged about: 45 years.
**..... DISPUTANT**
**AND**
1. Mr.G.Sridhar Goud, S/o,G.Vittalaiah, aged about.36 years, Occ: Business (Dairy Form), R/o,H.No.2-106, Yenkepalle (Villege), Manneguda, Ranga Reddy.Dist.
2. Mr.Ch.Buchaiah, S/o,Ch.Gowraiah, aged about.49 years, Occ: SGT Teacher, O/o, M.P.P.School, Chenchupally, Manneguda, Ranga Reddy.Dist. R/o, H.No.4-5, Chenchupally, Yenkepalle (Villege), Manneguda, Ranga Reddy.Dist.
3. Mr.K.Venkatesham, S/o,K.Pochaiah, aged about.40 years, Occ: Line Inspector, O/o, TSSPDCL # Vikarabad Div, Vikarabad. Vikarabad.Dist. R/o,H.No.4-40/A, Gangipally, Pudur (Mandal), RangaReddy.Dist.
4. Mr.K.Jagadeshwar, S/o,K.Ramaiah, aged about.40 years, Occ: Police Constable-3880 (Civil), O/o, PS # Meerpet, Saroornagar, Ranga Reddy.Dist. R/o,H.No.6-39, Plot.No.7, Ramidi Malla Reddy Nagar, Almasguda, Saroornagar, Ranga Reddy.Dist.
**.....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery Rs.3,39,800-00 (Three Lakhs thirty thousand Eight hundred only) posted to Date: 01-08-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Ranga Reddy.DISTRICT. IInd Floor,Sony Complex ,Narayana College Building, Prashanth nagar,I.E. Kukatpally. AT:RANGA REDDY.DIST. at 11-00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.
**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR**
**K.MADHAVA REDDY.**
B.A,L.L.B.
(Advocate) AP/2594/93.
PLOT.NO.614,S.K.D NAGAR
VANASTHALIPURAM,
RANGA REDDY. DIST.
**CELL.NO.99483342490.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR, RANGA REDDY.DISTRICT: T.S.**
**DISPUTE.NO: 116 OF 2019.**
**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd.,**Vikarabad Branch, Rep by it's Divisional Manager cum G.P.A. Holder,A Venugopal Naidu S/o Appala Naidu aged 41 years..
**..... DISPUTANT**
**AND**
1. Mr. N.Sujatha, W/o. Venkataiah.N, Age about; 35yrs, Occ: M.P.H.A (F), PHC at Bomraspet (Vill)&(Mdl), Ranga Reddy Dist., R/o. H.No. 2-26,Harijanavada(Vil), Bomraspet ( Mdl), MahaboobNagar Dist.,
2. Mr. N.Mallesh, S/o. N.Eswarappa, Aged about: 34yrs, Occ:Secondary Grade Teacher at Bomraspet (Vil) & (Mdl), Mbnr Dist , EMP NO:1754808., Vikarabad Dist, R/o. H.No. 4-27, Harijanwada, Bomraspet Mdl, Mahaboob Nagar Dist.,
3. Mr.C.Laxmaiah, S/o. C.Ramaiah, Aged about: 48 yrs, Occ:Secondary Grade Teacher at M.G Thanda ,Bomraspet (Mdl). Mbnr Dist, R/o. H.No: 2-18, Hakimpet Vill,Bomraspet Mdl, Mbnr Dist.,
4. Mr.N.Venkataiah, S/o. N.Narsappa, Aged about: 49 yrs, Occ:Agriculture R/o. H.No: 2-26, Harijanavada ,Hakimpet Vill,Bomraspet Mdl, Mbnr Dist.,
**.....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery Rs.74,013-00 (Seventy Four Thousand and Thirteen Only) posted to Date: 01-08-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator Ranga Reddy.DISTRICT. IInd Floor,Sony Complex ,Narayana College Building, Prashanth nagar,I.E. Kukatpally. AT:RANGA REDDY.DIST. at 11-00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.
**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR**
**K.MADHAVA REDDY.**
B.A,L.L.B.
(Advocate) AP/2594/93.
PLOT.NO.614,S.K.D NAGAR
VANASTHALIPURAM,
RANGA REDDY. DIST.
**CELL.NO.99483342490.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR, RANGA REDDY.DISTRICT: T.S.**
**DISPUTE.NO: 211 OF 2019.**
**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd.,**Vikarabad Branch, Rep by it's Divisional Manager cum G.P.A. Holder,A Venugopal Naidu S/o Appala Naidu aged 41 years..
**..... DISPUTANT**
**AND**
1. Mr.B.Laxmaiah, S/o .B.Bheemaiah, Age about; 39yrs, Occ:Agro Rythu Seva Kendram At Parigi Road, Manneguda (Vil) Pudur (Mdl), Vikarabad Dist, R/o. H.No. 4-103,Manchanpally (Vil), Pududr (Mdl), Vikarabad Dist.,
2. Mrs.Venkataiah G, S/o. Ananthaiah, Aged about: 31yrs, Occ: Secondary Grade Teacher at Parigi,Emp Code ::1469799,R/o. H.No. 8-9,Venkateshwara Colony,Parigi (Mdl), Vikarabad Dist.
3.Mrs.Venkataiah Dimite, S/o. D Parmaiah, Aged about: 52yrs, Occ:School Assistant at Chevella (vil),& (Mdl), RangaReddy Dist, Emp Code No: 1420886 Vikarabad Dist . R/o.H.No. 2-80,Kowkuntla (Vil), Chevella, (Mdl), Vikarabad Dist.,
**.....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery Rs.45,800-00 (Fourty Five Thousand And Eight Hundred Rupees Only) posted to Date: 01-08-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Ranga Reddy.DISTRICT. IInd Floor,Sony Complex ,Narayana College Building, Prashanth nagar,I.E. Kukatpally. AT:RANGA REDDY.DIST. at 11-00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.
**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR**
**K.MADHAVA REDDY.**
B.A,L.L.B.
(Advocate) AP/2594/93.
PLOT.NO.614,S.K.D NAGAR
VANASTHALIPURAM,
RANGA REDDY. DIST.
**CELL.NO.99483342490.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR, RANGA REDDY.DISTRICT: T.S.**
**DISPUTE.NO: 213 OF 2019.**
**BETWEEN:**
**M/s. Shriram Chits Pvt Ltd.,**Vikarabad Branch, Rep by it's Divisional Manager cum G.P.A. Holder,A Venugopal Naidu S/o Appala Naidu aged 41 years..
**..... DISPUTANT**
**AND**
1. Mr. MOIZODDIN, S/o. Masiuddin, Age about; 43yrs, Occ:Language Pandit Gr-II, ZPHS at Gottigakhurd (Vil), Basheerabad (Mdl) Emp Code ::1443765 Vikarabad Dist, R/o. H.No. 8-1-16/2 Green City Colony,Tandur (Mdl), Vikarabad Dist.,
2. Mrs.Madan Reddy, S/o. NagiReddy, Aged about: 47yrs, Occ: School Assistant ZPHS Social at Bennur (Vil), Yalal(Mdl),RangaReddy Dist,Emp Code ::1443832,R/o. H.No. Plot No 1 Vijay Nagar Colony,Opp NTR Colony, Tandur (Vil),& (Mdl), Vikarabad Dist.
3.Mrs.K.Ashanappa, S/o. K.Papaiah, Aged about: 46yrs, Occ:School Assistant Bio-Sci ZPHS at GottigaKhurudu (vil), Basheerabad (Mdl), RangaReddy Dist , Emp Code No: 1439012, Dist. R/o.H.No. 2-182, Akkampally, (Vil)Yalal (Mdl), Ranga Reddy Dist.
4.Mrs.Razia Begum , W/o. Moizoddin , Aged about: 41 yrs, Occ:School Assistant ZPHS at Kodangal (Mdl), RangaReddy Dist, Emp Code No:1732768. R/o.H.No.8-1-16/21B,Green City Colony ,Tandur (Vil) & (Mdl), Vikarabad Dist Hyderabad.
**.....Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery Rs.2,70,172-00 (Two Lakhs Seventy Thousand One Hundred And Seventy Two Only) posted to Date: 01-08-2023 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator Ranga Reddy.DISTRICT. IInd Floor,Sony Complex ,Narayana College Building, Prashanth nagar,I.E. Kukatpally. AT: RANGA REDDY.DIST. at 11-00 A.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.
**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR**
**K.MADHAVA REDDY.**
B.A,L.L.B.
(Advocate) AP/2594/93.
PLOT.NO.614,S.K.D NAGAR
VANASTHALIPURAM,
RANGA REDDY. DIST.
**CELL.NO.99483342490.**

## కష్టపడే వ్యక్తులకు పార్టీలో సముచిత స్థానం : మంత్రి సబితాఇంద్రారెడ్డి



మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

**ఎల్.బి.నగర్, జూలై 20 ప్రభాతవార్త :** కష్టపడే నాయకులు, కార్యకర్తలకు బిఆర్ఎస్‌లో సముచిత స్థానం ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేస్‌టుకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి సబిత వారికి పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కష్టపడే వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఇంటింటికి చేరే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ మహేశ్వరం అభివృద్ధి మంత్రి సబితమ్మతోనే సాధ్యమని గ్రహించి బిఆర్ఎస్ పార్టీలో చేరామని, పార్టీ కోసం నిరంతరం కష్టపడతామన్నారు. ప్రజలను కులాలు, మతాలుగా విభజించి పరిపాలించే పార్టీలు వ్యక్తిత్వానికి విలువ ఇవ్వకుండా అణచివేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ మురుకుంట్ల అరవింద్‌శర్మ , ఆర్.కెపురం పార్టీ అధ్యక్షులు పెండ్యాల నాగేష్, సాజిద్, లాల్‌మహమ్మద్, గొడుగు శ్రీనివాస్, రామాచారి, లింగస్వామిగౌడ్, కంచర్ల శేఖర్, జగన్మోహన్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, కొండ్ర శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, శ్రీరాములు, రమేష్ కురుమ, దేవేందర్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



పోలీసుల అదుపులో ఉన్న ధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, రంగ నరసింహగుప్తా

**ఎల్.బి.నగర్, జులై 20 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తమను అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరన్నగారి ధీరజ్‌రెడ్డి, కొత్తపేట, చైతన్యపురి డివిజన్ల కార్పొరేటర్లు పవన్ కుమార్, రంగ నర్సింహగుప్తా పేర్కొన్నారు. కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాటసింగారం కార్యక్రమానికి వెళుతున్న తమను పోలీసులు అరెస్టు చేయడం సరైంది కాదని అన్నారు. అక్రమఅరెస్టులతో ఉద్యమాన్ని ఆపగలమనుకుంటే అది మీ మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఖబర్దార్ కెసిఆర్ మీ గడీల పాలనను అంతం చేసే రోజు దగ్గర్లోనేఉందని, ప్రజల పక్షాన నిలబడి పోట్లాడితే అరెస్టులు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను నిలదీస్తే కక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

## సీనియార్టీని గుర్తించి జీతాలు చెల్లించాలి

**వనస్థలిపురం, జులై 20 ప్రభాతవార్త :** తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో.. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి ఉద్యోగుల సీనియార్టీని గుర్తించి నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీఉద్దీన్, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ శాంతికుమార్, జిల్లా అధ్యక్షులు ఏం నర్సింగ్, రంగారెడ్డి, రాజేష్, అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణులను హౌజ్ అరెస్టు చేయడం అప్రజాస్వామికం : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



కార్పొరేటర్ భాగ్యలక్ష్మిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

**మలక్‌పేట, జూలై 20 ప్రభాతవార్త :** బిజెపి శ్రేణులను అక్రమంగా హౌజ్ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై బిజెపి పోరుబాట నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మిని ఆమె నివాసంలో పోలీసులు హౌజ్ అరెస్టు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాటాల్డఉతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన డబుల్ బెడ్ రూం హామీలను తుంగలో తొక్కి ప్రజలు మభ్యపెడుతూ మరోసారి గద్దెనెక్కాలని చేస్తున్న కెసిఆర్ తీరును నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట కార్యక్రమాన్ని అడ్డుకునేందకు అక్రమ హౌజ్ అరెస్టులు చేయించారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతారని పేర్కొన్నారు. అదే విధంగా దిల్‌సుక్‌నగర్‌లో మలక్‌పేట భాగ్యనగర్ బిజెపి నాయకులు బొక్క మధుసూదన్‌రెడ్డి, కొప్పుల దినేష్, చందు, ప్రదీప్‌కుమార్ తదితరులు ఆందోళన నిర్వహించారు. ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను సరూర్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ పన్నాల



జిహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

**నాచారం, జూలై 20 ప్రభాతవార్త :** వరుసగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో గురువారం ఆయన సమావేశం అయ్యారు. వర్షపు నీరు నిలువకుండా వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సానిటేషన్ అధికారులు పారుశుధ్యంపైన శ్రద్ధ వహించి చెత్తపేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, సానిటేషన్ అధికారి దాస్ తధితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని మంత్రికి వినతి : స్వర్ణలత



మంత్రి కెటిఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సింగిరెడ్డి స్వర్ణలత

**సైదాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** సైదాబాద్ దోభిఘాట్ చౌరస్తాలో 16 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఎర్రగుంట స్మశాన వాటికను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత రెడ్డి గురువారం అఖిలపక్ష నేతలతో కలిసి మంత్రి కెటిఆర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్వర్ణలత మాట్లాడుతూ ఎర్రగుంట హిందూ స్మశాన వాటికను 'మహాప్రస్థానం' వలె అభివృద్ధి చేయాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. ఎర్రగుంట చెరువు, స్మశాన వాటిక స్థలం కబ్జాకాకుండా, స్మశాన వాటికలో చెల్లించే రుసుము అందరికి అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరడం జరిగిందని, అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని స్వర్ణలత తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్ శ్రీకాంత్

**తుర్కయంజాల్, జూలై 20 ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుర్కయంజాల్ నూతన కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన కోరారు. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వ, కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ, భారీ వర్షాలకు అనుసరించాల్సిన పద్ధతులు, సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఇ సత్యనారాయణ, ఎఇ గుర్నాకర్, మేనేజర్ నరసింహులు సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రణమార్ కుమార్, శ్రీనివాస్, ప్రశాంత్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## గృహనిర్బంధంలో ఐఎస్‌సదన్ కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** బాటసింగారంలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శిస్తానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించడంతో, బాట సింగారంకు తరలివెళ్లడానికి సిద్దమైన ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, నియంతృత్వ పాలన నడుస్తుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులు సిఎం కెసిఆర్ కనుసన్నల్లో పనిచేయడం దారుణమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్దిచెప్పడం ఖాయమన్నారు.

## బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కాలెజీలో లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సరూర్‌నగర్, జూలై 20 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్లం, గణితం, వృక్ష శాస్త్రం, భౌతిక శాస్త్రం, చరిత్ర పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్/అప్లికేషన్స్, కామర్స్ సబ్జెక్ట్‌లను బోధించడానికి గంటల బేసిస్‌లో అతిథి అధ్యాపకుల నియామకంకోసం దరఖాస్తులను కోరుతున్నామని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కాలేజీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆమె సూచించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం భారీగా తరలిరావాలని పిలుపు

**సైదాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** భాగ్యనగర్ జిల్లా పరిధిలోని బిజెపి శ్రేణులంతా శుక్రవారం జరిగే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలిరావాలని భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి కోరారు. చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయంనుంచి ఉదయం 7.30కు ర్యాలీ ప్రారంభమై 9.30కు అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుంటుందని, అక్కడ అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పాదయాత్రగా బిజెపి రాష్ట్ర కార్యాలయానికి వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. 10.30కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని, ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ జిల్లాలోని నాయకులు, కార్యకర్తలందరు తరలిరావాలని సురేందర్‌రెడ్డి కోరారు.

## అన్ని వర్గాల ప్రజలకు సమిచిత న్యాయం చేసేది బిజెపి ప్రభుత్వం : రవీంద్ర సాగర్



రవీంద్రసాగర్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**కుషాయిగూడ, జూలై 20 ప్రభాతవార్త :** సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయగలిగే సత్తా బిజెపికి ఉందని ఉప్పల్ నియోజకవర్గ బిజెపి ఎంబిసి మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ చైర్మన్ ఎస్.రవీంద్రసాగర్ పేర్కొన్నారు. రవీంద్రసాగర్ చేస్తున్న సేవలను గుర్తించి బిజెపి అధిష్టానం ఆయనకు కట్టబెట్టిన పదవిని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ బాలచందర్‌లు అధికారిక ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలను పరిరక్షించడానికి ప్రధాని మోడీ చేస్తున్న కృషి అనిర్వచనీయమ న్నారు. పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో పాటు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి నాయకుల హౌస్ అరెస్ట్ అన్యాయం

**ఎల్.బి.నగర్, జూలై 20 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డబుల్ బెడ్ రూమ్ పరిశీలన కార్యక్రమానికి వెళుతున్న తమను అరెస్టు చేయడం అన్యాయమని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి వెళుతున్న తమను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేయడం పట్ల కార్పొరేటర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లను అర్హులైన పేద ప్రజలకు ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కార్యక్రమానికి వెళ్తున్న తమను గురువారం తెల్లవారుజామున 5 గంటలకు పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం అమానుషం అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలన కొనసాగుతుందని, త్వరలోనే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో లయ కాలంశెట్టి, చంద్రశేఖర్‌గుప్తా, రాధిక, నరేంధర్‌సింగ్, హరిబాబు, తదితరులు ఉన్నారు.

## రామంతాపూర్ పెద్ద చెరువు సందర్శించిన ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



పెద్ద చెరువు ఎస్ఎన్‌డిపి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

**రామంతాపూర్, జూలై 20 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్లోని రామంతాపూర్ పెద్ద చెరువులో జరుగుతున్న ఎస్ఎన్‌డిపి పనులను పర్యవేక్షించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి గురువారం అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతేనే బయటకురావాలని, నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హబ్సిగూడ, రామంతపూర్ లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ బి.వి.చారి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి, నందికంటి శివ, మహేందర్, పాశం నగేష్, విశాల్ ,రంజిత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డితో పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషం : లింగాల హరిగౌడ్

**సైదాబాద్, జూలై 20 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి హోదాలో ఉన్న కిషన్‌రెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబ పాలనలో ప్రజలు తమ నీడను తాము చూసుకోవడానికి భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో నియంతల పాలన నడుస్తుందని, ప్రశ్నించే గొంతుకలను అణచి వేస్తున్నారని ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రి హోదాలో బాటసింగారం లోని డబుల్‌బెడ్ రూమ్‌లను పరిశీలించడానికి వచ్చిన కిషన్‌రెడ్డిని పోలీసులు విమానాశ్రయంలోనే ఉగ్రవాది మాదిరిగా అదుపులోకి తీసుకోవడం దారుణమని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనమన్నారు. తెలంగాణాలో పేదప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, కల్వకుంట్ల కుటుంబ పాలనకు తగిన బుద్ది చెప్పడం ఖాయమన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులు కూడా సిఎం కెసిఆర్ కనుసన్నల్లో పనిచేయడం సరికాదని ఆయన హితవు పలికారు.

## చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన



అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, జూలై 20 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ భారీ వర్షాల నేపథ్యంలో డివిజన్‌లోని లోతట్టు కాలనీలు, బస్తీలలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆమె మాట్లాడుతూ నగరంలో కురుస్తున్న భారీ వర్షాల సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుపోవాలని సూచించారు. ముఖ్యంగా జలమండలి విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని, ఇప్పటికే జిహెచ్ఎంసి వర్షాకాలం ప్రణాళికలో భాగంగా భారీ వర్షాలను సైతం ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ రాజకుమార్, శానిటేషన్ డిఇ చందన, జలమండలి ఏఈ ఆసిఫ్ అలీ, మాన్‌సూన్, డీసెల్టింగ్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, సదానందచారి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు హౌజ్ అరెస్ట్ చేయడంపై ఆగ్రహం



కార్పొరేటర్ లచ్చిరెడ్డి, తదితరులను అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకువచ్చిన పోలీసులు

**వనస్థలిపురం, జూలై 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లను అర్హులైన పేద ప్రజలకు ఇవ్వకుండా, నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించేందుకు విచ్చేస్తున్న నేపథ్యంలో కార్యక్రమానికి వెళ్లకుండా బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికార బలంతో పోలీసులను అడ్డుపెట్టుకొని బిజెపి పేద ప్రజల కోసం చేస్తున్న కార్యక్రమాలకు అడ్డుపడుతున్నారని, రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలన కొనసాగుతుందని, త్వరలోనే రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే రోజులు దగ్గర పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేసారు.

## రోడ్డుపై కూలిన భారీ వృక్షం తొలగింపు



గ్రేటర్ సిబ్బందిచే భారీ వృక్షాన్ని తొలగింపజేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

**మల్కాజిగిరి, జూలై 20 ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి ప్రధాన రహదారిలో పెద్ద వృక్షం కూలి వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ డిసి రాజుతో పాటు అధికారులు, డిఆర్ఎఫ్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ సిబ్బందిని పిలిపించి రహదారికి అడ్డంగా కూలిపోయిన భారీ వృక్షాన్ని తొలగింపు పనులను చేపట్టారు. అనంతరం జలమయమైన కాలనీలు షిరిడినగర్, సత్తిరెడ్డికాలనీ సత్యరాఘవేంద్రకాలనీలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీ కాంత్, ఆర్టికల్చర్ వెంకటేష్, సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న తిరు నక్షత్రోత్స ఉత్సవాలు

**మలక్‌పేట, జూలై 20 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ ఆండాళ్ నిలయంలో ఈ నెల 22వ తేదీన తిరు నక్షత్ర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎ.లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 10.30 గంటలకు అభిషేకం, అర్చన, తనియ విన్నపము, 108 గంగళములతో అక్కారి వడిశల్ ప్రసాద నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, వడినింపే కార్యక్రమాలను నిర్వహిసా_్తమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వర్షాలతో ఎవరూ అధైర్య పడవద్దు: ఎమ్మెల్యే



ఎస్.ఎన్.డి.పి. పనులను అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, జూలై 20 ప్రభాతవార్త :** వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అధైర్య పడవద్దని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. అత్యధిక వర్షపాతం ఉండడంతో ప్రజలందరూ ఇంటివద్దనే ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు రావాలన్నారు. గతంలో వరదలవల్ల జరిగిన అనర్థం నేడు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్.ఎన్.డి.పి.కాలువల నిర్మాణాలు చేపట్టడంతో ముంపు ప్రాంతాల ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధిలోని వెంకటరమణకాలనీ, మమతనగర్, నాగోల్ గ్రామంలో జరుగుతున్న ఎస్.ఎన్.డి.పి.పనులను అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా మంచినీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఒరిగిన స్తంభం స్థానంలో నూతన స్తంభం వేయిస్తామన్నారు. వర్షాకాలంలో కరెంటు స్తంభాలు తాకవద్దని, పాత ఇండ్లలో ఉండవద్దని, ప్రజలు సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిఆర్ఎఫ్ బృందాలను కూడా ప్రతి ప్రాంతంలో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణయ్య, నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులపట్ల బిజెపి నేతల అసహనం



గృహనిర్బంధంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, జూలై 20 ప్రభాతవార్త:** బాటసింగారం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ళను పరిశీలించడానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమానికి తమను వెళ్ళకుండా పోలీసులు అరెస్టులు చేయడంపై మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్‌తో బిజెపి నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నాదర్‌గుల్‌లోని తన నివాసానికి వచ్చిన పోలీసులు ఆయనను సాయంత్రంవరకు గృహ నిర్బంధంలో ఉంచారు. అదే విధంగా బడంగ్‌పేట్‌లో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డిని, మీర్‌పేట్‌లో కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, పసునూరి బిక్షపతిచారి, ప్రెస్ కాలనీలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డిలతో పాటు పలువురిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అయితే అక్రమ అరెస్టుల పట్ల బిజెపి నేతలు మండిపడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకొని బిజెపి పోరుబాటను ఆపలేరని వారు స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారన్నారు.

## బాలికను వేధిస్తున్న నిందితుడికి జైలు శిక్ష

**మలక్‌పేట, జూలై 20 ప్రభాతవార్త :** బాలికను వేధింపులకు గురి చేస్తున్న నిందితుడికి జైలు శిక్ష విధించిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి కథనం ప్రకారం కొత్తపేటకు చెందిన పి.మోహన్‌కుమార్ (21) మలక్‌పేట గంజ్‌లో నివసిస్తున్న మైనర్ బాలికను ప్రతి రోజు బాలిక ఇంటి వద్దకు వచ్చి వేధింపులకు గురి చేస్తున్నాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని కోర్టులో హాజరుపరిచారు. దీంతో నాంపల్లి 4వ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ నిందితుడికి 8 రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు.

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్‌గా శ్రీనివాసులు

**ఉప్పల్, జూలై 20 ప్రభాతవార్త :** ఉప్పల్ డిప్యూటీ కమిషనర్‌గా శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న సి.అరుణకుమారి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కొత్తగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సర్కిల్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యలు తనకు కలిసి నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## బడంగ్‌పేట్ కొత్త కమిషనర్‌గా సుమన్‌రావు



కమిషనర్‌ను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శేఖర్

**సరూర్‌నగర్, జూలై 20 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్‌గా సీనియర్ అధికారి బడుగు సుమన్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించిన సుమన్‌రావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్గంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్‌రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, లిక్కి మమతా కృష్ణారెడ్డి, ముత్యాల లలితాకృష్ణ, ఏనుగు రాంరెడ్డి, సుక్క శివకుమార్, గుండోజు రఘునందనాచారి తదితరులు సుమన్‌రావును సన్మానించగా ఇబ్రాం శేఖర్ అంబేద్కర్ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. అదే విధంగా మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, మహిళా కన్వీనర్ ఇందుమతి, యామినిలు కొత్త కమీషనర్‌కు అభినందనలు తెలిపారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రికి వినతి



మంత్రికి ప్రతిపాదనలు అందజేస్తున్న ముద్దా పవన్‌కుమార్

**సరూర్‌నగర్, జూలై 20 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 10వ డివిజన్‌లో ప్రజా సమస్యలను తీర్చడానికి చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ప్రతిపాదనలను కార్పొరేటర్ ముద్దా పవన్‌కుమార్ రాష్ట్రమంత్రి సబితా ఇంద్రారెడ్డికి అందజేశారు. ఆయనతో పాటు 9వ డివిజన్ బిఆర్ఎస్ ఇంఛార్జి రామిడి నర్సిరెడ్డి కూడా డివిజన్‌కు సంబంధించిన ప్రపోజల్స్‌ను ఇచ్చారు. మంత్రి నివాసంలో కలిసిన వీరు డివిజన్లలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వివరించి ఆయా పనులకు సంబంధించి ప్రతిపాదనలు అందజేశారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన సబితారెడ్డి తగిన చర్యలు తీసుకొని పనులు చేపట్టి పూర్తి చేయిస్తామని హామీనిచ్చారు.